డీలర్లకు ఈ-పోస్ మిషన్ల పంపిణీ

అందజేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం డివిజన్ పరిధిలో ఉన్న రేషన్ షాప్ డీలర్లకు కొత్త డిజిటలైజ్డ్, క్యూఆర్ కోడ్ స్కానర్ తో ఉన్న ఈ-పోస్ మిషన్లను రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆధునిక పరిజ్ఞానంతో తయా రైన మిషన్లను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, డీలర్లకు సూచించారు. ఈ మిషన్ల ద్వారా రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ జరుగుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహశీల్దార్ మృత్యుం జయ రావు, రాయవరం తహశీల్దార్ ఐపీ శెట్టి, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

కబేళాల్లో ఆగని కార్యకలాపాలు

- రామచంద్రపురంలో కొనసాగుతున్న కబేళాలు
- 40 ఏళ్లుగా తొలగని దుర్వాసన సమస్య
- అదనపు భవనాలు నిర్మించిన నిర్వాహకులు

అయిదు గదులతో అదనంగా నిర్మించిన షెడ్డు (ఇన్‌సెట్)లోఇదే గతంలో సీజ్ చేసిన కబేళా తీసిఉ న్న మెయిన్ గేటు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణాన్ని 40 సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్న కబేళాల సమస్య నిషేధం మాటున కొనసాగుతోంది. గత ఏడాది పశువధ శాలకు సీజ్ చేసి తాళం వేశారు. ఈ వ్యవహారం కోర్టులో కొన సాగుతోంది. అయితే దీనికి వేసిన తాళం పగలు మాత్రమే ఉంటుంది. రాత్రి సమయంలో నిర్వాహకులు యథేచ్ఛగా పశువులను వధిస్తూ, వ్యర్థాలను ఇక్కడ పడవేయడంతో రామచంద్రపురం నుంచి చోడవరం పరిసర ప్రాంత వాసులకు, కాకినాడ వెళ్లే ప్రయాణికులకు తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దీనిపై చోడవరం రామచంద్రపురం నుంచి పలువురు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్వాహకులు చేతివాటంతో అధికారులను ప్రజాప్రతినిధులను, తమ అనుకూలంగా మార్చుకుంటూ కబేళాను కొనసాగిస్తున్నారు. అయితే నిత్యం ప్రయాణికులకు దుర్వాసన వెదజల్లడంతో పరిసర ప్రాంత ప్రజలు దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేయడం పరిపాటిగా వస్తోంది. గత ఏడాది దీనికి సీజ్ చేసినప్పటికీ నిర్వాహకులు తిరిగి తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.

అయితే పశువధను కొనసాగిస్తున్న వృత్తితో తమ జీవనోపాధి కొనసాగిస్తున్నామని.. జీవనోపాధిని వదులుకోలేమని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే వారి జీవనోపాధిని కొనసాగిస్తూ మెయిన్ రోడ్డు వెంబడి ఉన్న ఈ కబేళాలను వేరే చటకి తరలించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకవైపు జీవనో పాధి మరోవైపు, ప్రజారోగ్యం దుర్గంధం రెండిటికి ముడిపడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు మధ్య మార్గం ఉపయోగించవలసి ఉంది. వారి జీవనోపాధికి ఆటంకం లేకుండా ఇటు ప్రజారోగ్యానికి, ప్రయాణికులకు తీవ్ర దుర్గంధం లేకుండా ఈ కబేళాలను వేరే చోటకి తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. అయితే ఇప్పటివరకు కబేళా సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోవడంతో చాప కింద నీరుగా కొనసాగుతోంది. దీనిపై రూ.లక్షల వ్యాపారం చేస్తున్న వ్యాపారులు నిషేధం మాటున ఇక్కడ తమ వ్యాపారాన్ని రాత్రి సమయంలో కొనసాగిస్తున్నారు. ఇక పశువ్యర్థాలను ఇక్కడే పడవే యడంతో నిత్యం తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది.

దీనిపైమంత్రి వాసంశెట్టి సుభాష్‌కు పలువురు పట్టణ వాసులు చోడవరం గ్రామస్తులు సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గతంలో పలుమార్లు ఈ సమస్య శాశ్వతంగా పరిష్కా రం చేస్తానని మంత్రి హామీ ఇచ్చినప్పటికీ ఇది ఆచరణలో అమలు కాలేదు. ఇటీవల మరి వ్యాపారస్తులు వ్యాపారాలు కొనసాగించడంతో పాటు ఇక్కడ అదనంగా భవనాలను నిర్మాణం కొనసాగించారు. దీంతో వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు వారు నడుం బిగించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కబేళాలో అయిదు గదులతో అదనపు షెడ్లను పర్మినెంట్ గా నిర్మించారు. దీంతో మరింతగా పశువుల పెద్ద ఎత్తున కొనసాగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

40 ఏళ్లగా పరిష్కారం కానీ కబేళాల సమస్య ప్రస్తుతపు నిర్మాణాలతో మరింత జటిలం కానుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు అధికారులు ఒకేసారి స్పందించి చట్టబద్ధమైన చర్యలు చేపట్టాలని, జీవనోపాధి కోల్పోకుండా దీనిపై ఆధారపడిన వారికి వేరే చోటు ఏర్పాటు చేయాలని, కబేళాలను మెయిన్ రోడ్డు పక్క నుంచి తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పశు వ్యర్థాలు పడవేసిన ప్రాంతం

కబేళాలను వెంటనే తొలగించాలి

40 ఏళ్లగా పట్టణాన్నిపట్టిపీ డిస్తున్న దుర్గంధం వెదజల్లుతున్న కబేళాలను వెంటనే తొలగించాలి దీనిపై ఎన్నో ఉద్యమాలు చేసిన, ప్రజాప్రతినిధులు మంత్రులు మారినప్ప టికీ సమస్యపరిష్కారం కావడం లేదు. వెంటనే కబేళాలను మెయిన్ రోడ్డు పక్క నుంచి వేరేచోటకు తొలగించి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలి.

-వాద్రేవు సాయి ప్రసాద్ , మున్సిపల్ కౌన్సిల్ విప్

కబేళాలను వేరే చోటకు తరలించాలి

పట్టణంలో తీవ్ర దుర్వాసన వెదజల్లు తున్న కబేళాలనును వేరే చోట్ల తరలించి సమస్య పరిష్కరించాలి. 40 ఏళ్లగా ఉన్న సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించక పోవడంతో నేటికీ పరిష్కారం కాలేదు. కబేళాలను తొలగించి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, ప్రయాణికులు ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి

- సిద్ధు, పిడిఎస్‌యు నాయకులు

సమస్యను పరిశీలిస్తా

పట్టణంలో కొనసాగుతున్న అక్రమ కబేళాలపై మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ అర్.రాజును 'ప్రజాశక్తి' ప్రశ్నించింది. కబేళాలో అదనపు నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకురాగా.. తాను స్వయంగా వెళ్లి కబేళాల సమస్యను పరిశీలిస్తానని అన్నారు. దీనిపై పరిశీలన చేసి అవసరమైన చర్యలు చేపట్టవలసి ఉందన్నారు.

-కెవిఆర్ఆర్.రాజు, కమిషనర్, రామచంద్రపురం

పరిశుభ్రతతో ఆహ్లాదకరమైన వాతావరణం

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

స్వచ్ఛతా హి సేవ కార్యక్ర మం ద్వారా పరిశుభ్రత, సంస్కృతిని ప్రజల్లో అలవర్చి గ్రామాలు పట్టణాలలో ఆహ్లాదకరమైన పరిశుభ్ర వాతావ రణం లో తీసుకునిరావాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛో త్సవ్ నేపథ్యం లో స్థానిక పట్టణంలోని సర్క్యులర్ బజార్ నందు ఏక్ దిన్, ఏక్ ఘంట, ఏక్ సాత్ ఒక రోజు, ఒక గంట నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మహేష్‌కుమార్, జెసి టి.నిశాంతి, ఆర్‌డిఒ కె.మాధవి, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు మరియు పట్టణ ప్రజలతో కలిసి సర్క్యులర్ బజార్ నందు శ్రమదానం చేశారు ముందుగా అమర జీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి, ఘ నంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్, మున్సిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది వేసిన స్వచ్ఛత రంగోలిని పరిశీలించి, కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ మెప్మా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పట్టణ పౌరులు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** సామూహిక శ్రమదానంతో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకో వచ్చని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, అధికా రులు, కూటమి పార్టీ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని కృత్తి వెంటి పేర్రాజు పంతులు కళాశాలలో జూనియర్ కళాశాల ప్రాంగణంలో సామూహిక శ్రమదానం, పరిశు భ్రత కార్య క్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఇ శ్రీకాంత్, కళాశాల సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, చందమామ వాసు, కవల నానాజీ, కొట్టువాడ హరిబాబు, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలతో కలిసి శ్రమదానం చేస్తున్న కలెక్టర్

డంపింగ్ యార్డు నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్థానిక బస్ స్టాండ్ సెంటర్‌లోని డిఎల్ఎఫ్ ఫంక్షన్ హాలు నందు గురువారం స్వచ్ఛాంద - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ అధ్యక్షతన ఘన, ద్రవ వ్యర్థాలతో పాటు డంపింగ్ యార్డ్ నిర్వహణ (కెపాసిటీ బిల్డింగ్)పై అవగహనా సదస్సు జరిగింది. జిల్లా కెపాసిటీ బిల్డింగ్ కో ఆర్డినేటర్, రిసోర్స్‌పర్సన్ బివి.రావు మాట్లాడుతూ సూచించారు.ఈ సదస్సు నుద్దేశించి వాష్ ఇన్‌స్టిట్యూ ట్ అండ్ షహష్ నావెజెంట్ పాట్నర్ రాము మాట్లా డుతూ స్వచ్ఛదివస్ లో భాగంగా ప్లాస్టిక్ వినియోగం కారణంగా జరిగే హానిని వివరించారు. దీనిలో అధికా రులు ప్రజాప్రతినిధులే కాకుండా ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. గ్రామాలలో ఇళ్ల నుంచి చెత్తను సేకరించేటప్పుడు పొడి,తడి చెత్తను వేరు చేసి సేకరించి చెత్త నుంచి సంపద తయారు చేసే విధానం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలన్నారు. అలాగే ఘనవ్యర్థాలైన హానికర వస్తువులను చెత్త సేకరణకు వచ్చే గ్రీన్ అంబాసిడర్‌లు సూచించిన డబ్బాలలోనే వ్యర్థాలు వేసి పర్యావరణ పరిరక్షణలో సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమ ంలో సహష్ ప్రతినిధులు తిరుమలరావు, నగర పంచాయతీ కౌన్సిలర్లు, కో ఒప్టెడ్ సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

భీమేశ్వరుని దర్శించుకున్న అదనపు జడ్జి ఆనంది

ప్రజాశక్తి - రామచంద్రపురం

కాకినాడ జిల్లా 3వ అదనపు జిల్లా జడ్జి జి.ఆనంది ద్రాక్షారామం భీమేశ్వర స్వామిని గురువారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఘనంగా సత్తిబాబు పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్యనారాయణ(సత్తిబాబు) పుట్టినరోజు వేడుకలు వివిధ గ్రామాలో నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని ఎఎంసి కార్యాలయంలో గురువారం సత్తిబాబుకు పలువురు సీనియర్ నేతలు, మండల అధికారులు, ఉద్యోగులు సత్తి బాబును కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేశారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్‌పర్సన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, వైస్ ఛైర్మన్ కేత రాంబాబు, నాయకులు సలాది నాగేశ్వరరావు, ఈదల నల్ల బాబు, రామానుజునుల శేషగిరిరావు, మానేపల్లి శ్రీనివాస్, కొమ్ము నారాయుడు, కొత్తపల్లి నగేష్, గుత్తుల నాగేశ్వరరావు, వెత్సా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

సాగుకు ఆటంకం లేకుండా చర్యలు

ప్రజాశక్తి - అంబాజీపేట

పంట కాలువలు, డ్రెయినేజీల ప్రక్షాళన చేసి సాగుకు ఆటంకం లేకుండా పాలకవర్గం చర్యలు చేపట్టాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. మాచవరం (అంబాజీపేట)కు చెందిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టర్‌గా విజయవాడ జల వనరుల నిర్వహణ కార్యాలయంలో ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుభాష్ విచ్చేశారు. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రయోజనాల కోసం పాలకవర్గం కషి చేయాలని సూచించారు. రాష్ట్ర అటవీ శాఖ ఐటి ప్రాజెక్టు సలహాదారు పెన్నమరెడ్డి నాగబాబు మాట్లాడుతూ పంట కాలువలు, జల కాలుష్యం బారిన పడకుండా చర్యలు తీసుకుని శివారు ప్రాంత భూములకు పూర్తి స్థాయిలో సాగునీరు అందేలా పాలకవర్గం కషి చేయాలని సూచించారు. రాష్ట్ర డైరెక్టర్ పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వెంకటేశ్వరరావుకి రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, టిడిపి నియోజకవర్గ కో-కన్వీనర్ డివివి.సత్య నారాయణ, నగరం ఎఎంసీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, అంబాజీపేట పిఎసిఎస్ ఛైర్మన్ జనసేన అరిగెల సూరిబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దా చంటి, టిడిపి మండల అధ్యక్షులు గూడాల ఫణి,డి.సాయి కష్ణ, కొర్లపాటి గోపి, పి.గన్నవరం ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్, వాసంశెట్టి కుమార్, సుంకర గణపతిరావు, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, చిన్నం విజయారావు, కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

శిరిగినీడి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి సుభాష

మలికిపురం విద్యార్థులకు అంతర్జాతీయ గుర్తింపు

ప్రజాశక్తి - రాజోలు

మలికిపురం ఎమ్‌విఎన్, జెఎస్, ఆర్‌విఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు రిమోట్ సెన్సింగ్ విధానంపై రూపొందించిన పరిశోధన పత్రం అంతర్జాతీయ జర్నల్లో గురువారం ప్రచురితమైంది. కళాశాలలో బిఎస్‌సి ఎలక్ట్రానిక్స్ - కంప్యూటర్ సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు మేడిద లక్ష్మి, తాడి విజయ దుర్గ, కంచి లిఖితశ్రీ, వాసంశెట్టి దుర్గాసౌమ్య, అధ్యా పకుడు డాక్టర్ విజయ్ సత్యప్రసాద్ యర్రంశెట్టి పర్యవేక్షణలో ది ఇండిస్పెన్సబుల్ రోల్ ఆఫ్ మోడరన్ ఎలక్ట్రానిక్స్ ఇన్ అడ్వాన్సింగ్ రిమోట్ సెన్సింగ్ ఫర్ కాంటెంపోరరీ సొసైటీని అభివృద్ధి చేయడంలో ఆధునిక ఎలక్ట్రానిక్స్ పేరుతో నివేదిక రూపొందించారు. ఎలక్ట్రానిక్స్‌లో అంశాలను మేళవించి రిమోట్ సెన్సింగ్ విధానానికి ఎలా ఉపయుక్తం అవుతున్నాయో పరిశోధన చేశారు. పరిశోధన పత్రాన్ని ఆగస్టు 13న ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ అడ్వాన్స్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ రీసెర్చ్ సమర్పి ంచారు. జర్నల్ సంపాదకీయ బృందం పరిశీలన చేసి అం దులో నిక్షిప్తం చేసిన అంశాలు ఏకైకమని కొనియాడారు. అందుకుగాను రీసెర్చ్ పేపర్ 4.7/5 మార్కులు సాధించి ప్రచురితమయ్యింది. గురువారం ఆ నలుగురు విద్యార్థినులతో పాటుగా వారికి గైడన్స్ చేసిన అధ్యాపకునికి ధ్రువీకరణ పత్రాలు అందాయి. వాటిని వారికి మలికిపురం ఎమ్‌విఎన్, జెఎస్, ఆర్‌విఆర్. డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ ఎమ్‌వి.సత్యనారాయణమూర్తి, ప్రిన్సిపల్ ఎన్.ఆనందమహని అందజేశారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ చిట్టాల సత్య నారాయణ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ పి.సూర్య నారాయణరాజు, పీడీ పిడికె.ప్రసాద్, ఆంగ్ల అధ్యాపకుడు ఆర్. మనస్సే తదితరులు అభినందించారు.

ధ్రువీకరణ పత్రాలతో విద్యార్థినులు

సుస్థిర అభివృద్ధితో లక్ష్యాలను చేరుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

దేశంలో పేదరిక నిర్మూలన కోసం సుస్థిరమైన అభివృద్ధిని చేస్తూ లక్ష్యాలను చేరుకోవాలని ఆలమూరు ఎంపిడిఒ ఎ.రాజు, రావులపాలెం పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లిదానం అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై ఆరోగ్య, అంగన్‌వాడీ, పంచాయతీరాజ్ ఉద్యోగులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు అంశాలను వివరించారు. అనంతరం పోషకాహార పోస్టర్లు, ఫ్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ఎం.మెహర్‌ప్రకాష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టిఎన్‌వి.నాగలక్ష్మి, మహిళా ఆరోగ్య సంరక్షణ కార్యదర్శి పి.జయమణి, కోఆర్డినేటర్ జి.చిన దుర్గ, పారా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామంలో గురువారం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసనలు నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి యు.పూర్ణిమ ఆదేశాల మేరకు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆచంట సత్యనారాయణ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఐ.మాణిక్యం పలు అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సుంకర వెంకటేశ్వరరావు, మోటిపల్లి బాపిరాజు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, అంగన్‌వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ వినియోగంతో సొమ్ము ఆదా

ప్రజాశక్తి - ఆలమూరు

సోలార్ విద్యుత్తుతో వినియోగ దారులకు సొమ్ము ఆదా అవుతుందని ట్రాన్స్‌కో మండపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీధర్ అన్నారు. జొన్నాడ స్థానిక చెరువు గట్టు మీద ఉన్న కళ్యాణ మండపంలో గురువారం వినియోగదారులకు సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పించేందుకు కరపత్రాలను ఆయన పంపిణీ చేసి వివరించారు. ఇందులో ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలకు చెందినవారు 200 యూనిట్ల లోపు గృహ అవసరాలకు వాడుతున్నట్లయితే వారికి ఉచితంగా సోలార్ విద్యుత్తును కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. వారి యొక్క ఆర్‌సిసి బిల్డింగ్‌పై 200 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కేటాయి ంచగలిగితే, వారికి ప్రభుత్వం నెలనెలా రూ.200 అద్దెతో 25 ఏళ్ల పాటు అందజేస్తుందని అన్నారు. అలాగే ఇతర సామాజిక వర్గాల వారి ఇంటికి సోలార్ వేసుకునే విధంగా ప్రభుత్వం రాయితీ కల్పిస్తుం దన్నారు. ఇక్కడ ఒక కిలోవాటు సోలార్ విద్యుత్ ప్యానల్స్‌కి రూ.70 వేలు ఖర్చు అవుతుం దన్నారు. దీనికి రూ.30వేలు రాయితీని, 2 కిలోవాట్ల సోలార్ విద్యుత్ కోసం రూ.1.40 లక్షలు ఖర్చు కాగా, రూ.60 వేలు రాయితీని, ఇలా బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రతి లబ్ధిదారుడు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియో గదారులు సోలార్ సిస్టంను ఇంటికి వేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు. ఈ సోలార్ విద్యుత్ పై గ్రామాలలో ప్రజలకు అవగాహన పెంచేందుకు తమ సిబ్బందితో ఇంటింటికీ ప్రచారం చేయించి అవగా హన కల్పిస్తున్నామని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ట్రాన్స్‌కో కార్యాలయానికి వచ్చి వివరాలు తెలుసుకోవచ్చని డిఇ శ్రీధర్ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, కూటమి నేతలు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ఎఇ దుర్గాప్రసాద్, ఎల్‌ఐకెవివిఎస్. నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని అందజేస్తున్న ట్రాన్స్‌కో డిఇ శ్రీధర్

ఎయిడ్స్ నివారణా చర్యలపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని తగ్గించే ముఖ్యమైన చర్యలలో భాగంగా ఎయిడ్స్ పరీక్షలను, నిర్ధారణను నిర్వహిస్తూ నియంత్రణ చర్యలను వేగవంతం చేయాలని అదనపు డిఎంహెచ్‌ఒ సిహెచ్‌డి.భరత లక్ష్మి వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక ప్రాంతీయ హాస్పిటల్ నందు జిల్లా హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణ చర్యలపై సిబ్బం దితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా లెప్రసి ఎయిడ్స్, టిబి వ్యాధి నియంత్రణ చర్యలపై సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె నిర్దేశిత లక్ష్యాలు లక్ష్యాలు సాధన వంటి అంశాలపై సమీక్షించారు. ఆమె ప్రసంగిస్తూ ఎఆర్‌టి సేవలు హెచ్‌ఐవి రోగులకు వైద్య సేవలు సజావుగా అందించే విధంగా ఏ ఒక్కరికి వైద్య సేవలు అందిం చడంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని ఆదేశించారు. ప్రతి రోగి ఏఆర్టి మందులు క్రమం తప్ప కుండా వాడేలా చూడా లన్నారు. కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆరోగ్య కేంద్రాల నందు వైద్య పరీక్షలు సక్రమంగా నిర్వహించేలా చూడాలనీ వైద్యాధికారులను ఆదేశించారన్నారు. ఎయిడ్స్ నియం త్రణ కోసం వివిధ చర్యలు, ప్రభుత్వ కార్యక్ర మాలు, ఆధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. పలు ప్రచారాలు చేపట్టాలని అన్నారు. చికిత్స, నిర్ధారణ, మందులు మరింత సమర్ధ వంతంగా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరు హెచ్‌ఐవీ పరీక్ష చేయి ంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పి.బాలాజీ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్, ఎ.బుజ్జి బాబు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, ఎంవి.రతన్ రాజు తదితరులు పాల్గొ న్నారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

రహదారి నియమాలు పాటించాలి

ప్రజాశక్తి - అయినవిల్లి

ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని అయినవిల్లి ఎస్ఐ హరికోటి శాస్త్రి అన్నారు. మండలంలోని సిరిపల్లి సెంటర్‌లో గురువారం ఎస్ఐ హరికోటి శాస్త్రి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశాలు, సీఐ భీమరాజు సూచనల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు. వాహనదారుల పత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించినట్లు ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



సూర్యఘర్ సబ్సిడీని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - రావులపాలెం

పిఎం సూర్య ఘర్ యోజన పథకంలో గహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని వినియోగించుకోవాలని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రం రావులపాలెంలో ఎఇ పి.నరేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై నిర్వహించిన ర్యాలీలో ఇఇ కె రాంబాబు, డిఇఇ చిట్టిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు సిబ్బందితో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విద్యుత్ ఇంజినీర్లు,లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మ్యాన్‌లు,సిబ్బంది పాల్గొన్నారు.

రావులపాలె లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు

జగన్‌ను కలిసిన పలువురు నాయకులు

జగన్‌ను కలిసిన శ్రీనివాసరావు, ఇంద్రశేఖర్ తదితరులు

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌ను గురువారం తాడేపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జగన్‌తో పలు అంశాలపై చర్చించారు.

అంబాజీపేట: వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నియోజకవర్గం ఎంపిపి, జడ్‌పిటిసి, మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ లు మర్యాదపూర్వకంగా వైసిపి అధినేత జగన్‌ను కలిశారు. వారు జగన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. వారితో నియోజకవర్గ సమస్యలపై జగన్ కొద్దిసేపు చర్చించారు. జగన్‌ను కలిసిన వారిలో అంబాజీపేట మండల అధ్యక్షులు విత్తనాలు ఇంద్ర శేఖర్, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి, మామిడికుదురు ఎంపిపి కుసుమ వనజ కుమారి తదితరులు ఉన్నారు. **రాజోలు:** వైఎస్.జగన్‌ను రాజోలు వైసిపి సీనియర్ నాయకులు కెఎస్ఎన్.రాజు మర్యద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజోలు నియోజకవర్గంలో పార్టీ చేసే కార్యక్రమాలు, రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసే అంశాలు, నియోజకవర్గంలో రాజకీయ పరి స్థితులపై చర్చిం చారు. అదే విధంగా త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు గ్రామ స్థాయిలో పార్టీని బలో పేతం చేయాలని జగన్ కోరి నట్లు కెఎస్ఎన్.రాజు ఈ సందర్భంగా తెలిపారు.

జగన్‌ను కలిసిన కెఎస్ఎన్ రాజు

నేరాలు ఘోరాలు

మహిళపై దాడి చేసి బంగారం చోరీ

ప్రజాశక్తి-నల్లజర్ల

బాధిత మహిళ సుభద్ర

మహిళపై రాళ్లతో దాడి చేసి 15 కాసుల బంగారాన్ని దుండగులు చోరీ చేశారు. ఈ ఘటన నల్లజర్లలో గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నల్లజర్ల కోడలి సమీపంలో పాకలపాటి సుభద్ర ఒంటరిగా నివసిస్తుంది. పగలంతా ఆమె కుమారుడు వెంకటరమేష్ తల్లి వద్దే ఉంటున్నాడు. రాత్రి సమయంలో అదే గ్రామంలోని తన అత్తమామల ఇంటి వద్ద నిద్రిస్తున్నాడు. ఇదిలా ఉండగా గురువారం తెల్లవారు జామున మాస్కులు ధరించిన నలుగురు సుభద్ర ఇంట్లోకి చొరబడ్డారు. గాఢ నిద్రలో ఉన్న సుభద్రపై రాళ్లతో దాడి చేసి బెదిరించారు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను లాక్కున్నారు. అనంతరం గదిలో ఉన్న బీరువాను పగలగొట్టి వెతికారు. ఆమె చేతిలో ఉన్న మొబైల్‌ను లాక్కునిఇంటి వెనుక వైపు నుంచి పారిపోయారు. ఇవన్నీ అక్కడ ఉన్న సిసి కెమెరాలో నమోదయ్యాయి. సుభద్ర ఇంటి పక్కన ఉంటున్న రెండు బైకులను సైతం వారు తీసుకెళ్లిపోయారు. విషయాన్ని తన కుమారుడు వెంకట రమేష్‌కు తెలిపింది. అక్కడికి వచ్చిన రమేష్ నల్లజర్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. గురువారం కొవ్వూరు డిఎస్‌పి దేవకుమార్, దేవరపల్లి సిఐ నాయక్, నల్లజర్ల ఎస్ఐ దుర్గాప్రసాద్ చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. రాజమహేంద్రవరం నుంచి వచ్చిన క్లూస్ టీం వేలిముద్రలను సేకరించింది. కేసున దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతానికి గురైన మహిళ మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

భవనంపై ఆరేసిన దుస్తులు తీస్తుండగా విద్యుదాఘాతానికి గురైన మహిళ చికిత్స పొందుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన కొమ్మరి స్వర్ణకుమారి (45) ఈనెల 18న డాబాపై ఆరేసిన బట్టలు తీస్తుండగా డాబాకు ఆనుకుని ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లపై ఉన్న పక్షులు ఒక్కసారిగా ఎగిరాయి. దీంతో విద్యుత్ వైర్లు కుమారికి తగలడంతో విద్యుదాఘాతానికి గురైంది. తీవ్రంగా గాయపడిన ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని ఎర్రవరం గ్రామంలో గురువారం తెల్లవారుజామున సంభవించిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు వేమగిరి చిన్నయ్య తెలిపిన వివరాలు ప్రకారం..గురువారం తెల్లవారు జామున సంభవించిన విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ఒకేసారి మంటలు వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశాడు. నిద్రలో ఉన్న తనతోపాటు, తన భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ప్రాణాలతో బయటపడ్డామని తెలిపారు. ఇంటిలోని అన్ని వస్తువులతోపాటు, నగదు పూర్తిగా దగ్ధమైందని కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఈ ప్రమాదంలో రూ.2 లక్షల వరకూ ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

కల్తీ ఆయిల్ తయారీ కేంద్రంపై దాడి

ప్రజాశక్తి - తుని

పట్టణంలోని రామకృష్ణ కాలనీ శివారులో పశువుల కళేబరాలతో కల్తీ ఆయిల్‌ను తయారు చేస్తున్న కేంద్రంపై సిఐ ఎం.గీతారామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 8 టన్నుల కల్తీ ఆయిల్, 40 పశువుల చర్మాలు, పశు మాంసం, మూడు ఆవులను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ వర్క్ లెవల్-4 ప్రకారం అకౌంట్స్ అసిస్టెంట్ అసెస్‌మెంట్‌లో విజయవంతంగా ఉత్తీర్ణులైన 56 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను గురువారం అందించారు. ముఖ్యఅతిథిగా కామర్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఒడి డాక్టర్ రామచంద్ర, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పివివి.సత్యనారాయణ, బిఎఫ్ఎస్ఐ కో-ఆర్డినేటర్ రమేష్‌కృష్ణ విప్పర్తి, కె.సునీత, టి.శిరీష, ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సర్టిఫికెట్లను బిఎఫ్ఎస్ఐ ఎస్ఎస్‌సి, ఎన్ఎస్‌డిసి జారీ చేశాయి.

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని మోర్త సచివాలయంలో గురువారం పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. సర్పంచ్ చిటికెన సుజని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్భిణులకు నూతన వస్త్రాలు, గాజులు, పండ్లు, మిఠాయిలు, పోషకాహారం, ఆకుకూరలు పంపిణీ చేశారు. సిడిపిఒ ఆశా రోహిణి, సెక్టార్ సూపర్‌వైజర్లు బాలసరస్వతి పంచాయతీ కార్యదర్శి టి.బాలత్రిపుర సుందరి, సంధ్యారాణి, గ్రామ పెద్దలు, సచివాలయం, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. వేలివెన్ను పిహెచ్‌సి పరిధిలోని సత్యవాడలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారి వై.సృజన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఇసుకపల్లి ప్రభావతి, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వంతెనలు, రోడ్ల పునర్నిర్మాణానికి అంచనాలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఉన్న శిథిలావస్థకు చేరిన వంతెనలు పునర్నిర్మాణానికి, రానున్న పుష్కరాలకు ప్రతిపాదించిన పనులకు ఒఎన్‌జి భారీ వాహనాలు రాకపోకలు సాగించే రోడ్ల పునర్నిర్మాణానికి సంబంధించి అంచ నాలు రూపొ ందించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆర్అండ్‌బి అధికారులను ఆదేశిం చారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రహదారులు భవనాల శాఖ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి శాఖాపరమైన పథకాలు అమల్లో పురోగతి పెం డింగ్ ప్రతిపాదనల అంశాలపై సమీక్షించారు. కార్య క్రమంలో ఆర్ అండ్‌బి ఎస్ సి, బి రాము, డివిజనల్, అసి స్టెంట్ ఇంజనీర్లు, టెక్నికల్ కార్యాలయ సిబ్బంది పాల్గొ న్నారు.

జిల్లాను టెంపుల్ సర్క్యూట్ టూరిజం అభివృద్ధికి చర్యలు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన దేవాల యాలు ఉన్నాయని, వీటిని టెంపుల్ సర్క్యూట్ టూ రిజం ప్యాకేజీ ద్వారా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి టూరిజం కౌన్సిల్ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన అంతర్వేది అయి నవిల్లి, అప్పనపల్లి, వాడ పల్లి, మురమళ్ళ మాస్టర్ ప్లాన్ రూపొందించి టెంపుల్ సర్క్యూట్ టూరిజం అభివ ద్ధికి చర్యలు కొనసాగుతు న్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒలు కె.మాధవి, పి.శ్రీకర్, జిల్లా టూరిజం అధికారి అన్వర్, డిఆర్‌డిఎ పీడీ గాంధీ, జలవనరుల శాఖ ఇఇ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌టి కార్యాచరణపై అధికారులు దృష్టి సారించాలి

కేంద్ర ప్రభుత్వం ఈనెల 22 నుంచి జిఎస్‌టి పన్నులను తగ్గించి, సులభంగా అమలు అయ్యేలా కార్యాచరణపై వివిధ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిసారించి జిఎస్‌టి ప్రయోజనాలు వినియోగదారులకు చేరేలా అన్ని స్థాయి లలో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశిం చారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయి అధికారులు జిఎస్‌టి సంస్కరణలు అమలుపై కమర్షి యల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్, జిఎస్‌టి 2.0 సంస్కరణలు అంబేద్కర్ కోనసీమ నోడల్ జిల్లా అధికారి సిహెచ్.రవికుమార్ తో సమీక్షించారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, డిఎస్‌ఒ ఎ.ఉదయభాస్కర్, ఎపి ఇపిడిసిఎల్ ఎస్ఇ బి.రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ అధికారి బోసుబాబు, మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు జిల్లాస్థాయిలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

దాతలకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న డిసి

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్ట్‌కు మమ్మిడివరం గ్రామా నికి చెందిన శ్రీ బాలాజీ కాన్వెంట్ పరసరాముని వెంకటసీతరామశాస్త్రి, సుజాత దంపతులు, వారి కుటుంబ సభ్యులు గురువారం రూ.1 లక్షా116 విరాళాన్ని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందజేశారు.

న్యూసెన్స్‌కు కారణమైన వారిపై చర్యలు

ప్రజాశక్తి - రావులపాలెం

ఒజి సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా ఫ్యాన్స్ ముసుగులో కొంతమంది ఆకతాయిల న్యూసెన్స్ చేయడంతో వారిని వీడియో ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటామని టౌన్ సిఐ శేఖర్‌బాబు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం ఓజీ సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలకు పాల్పడవద్దని ముందస్తు హెచ్చరికలు జారీ చేసిప్పటికీ స్థానిక అక్షర, పద్మశ్రీ థియేటర్ల వద్ద ఆకతాయి యువకులు మోటార్ సైకిల్ విప్పి ధ్వని కాలుష్యం చేస్తూ పబ్లిక్ న్యూసెన్స్కు పాల్పడ్డారు. న్యూసెన్స్ చేసిన ఆకతాయిలను, రెండు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నామన్నారు. న్యూసెన్స్ కు కారణమైన వారిని వీడియోల ద్వారా గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అసెంబ్లీలో ఛాంబర్ కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

శాసనసభలో ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకి అసెంబ్లీలో ఛాంబర్‌ను గురువారం కేటాయించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం చేశాయి. సుబ్బరాజుకు ప్రస్తుత వర్షాకాల శాసనసభ సమావేశాల్లో భాగంగా నూతన ఛాంబర్ ను కేటాయించగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై ఛాంబర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తన ఛాంబర్‌లోని బాధ్యతలు చేపట్టిన సుబ్బరాజును చీఫ్ విప్ జిఇ.ఆంజనేయులు, సహచర విప్ తో పాటు పర్సనల్ సెక్రటరీ సుబ్బరాజు తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మింటన్ కోకో అథ్లెటిక్ పోటీలకు పుల్లేటికుర్రు హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం ఎ. వెంకట్రావు తెలిపారు. ఈనెల 22, 24 తేదీలలో జిల్లాస్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ లలో బ్యాడ్మింటన్‌లో సిహెచ్.జ్యోతి సాయి పల్లవి, ఎ.రశ్మిత, వాలీబాల్ లో జి.రమా అక్షిత లు ఎంపికయ్యారన్నారు. విజేతలైన క్రీడాకారులను, పిఇటి అందె సూర్యనారాయణ, డి.ఉదయ్‌లను సర్పంచ్ జల్లి బాలరాజు, ఎంపిటిసి హైస్కూల్ చైర్మన్ ఎన్.రత్నమాల, హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

రైతులకు తెగుళ్లపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కుందూరులో పొలంబడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం కుందూరు గ్రామంలో గురువారం పొలంబడిని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరువాక కో-ఆర్డినేటర్ ఎమ్.నందకిషోర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో అధిక తేమ మరియు అధిక ఉష్ణోగ్రత, అధిక నత్రజని వాడిన నేపథ్యంలో వరి పైరులో పొడ తెగులు లేదా మాగుడు ఆశిస్తుందన్నారు. ఈ ఆశించిన వరికాండం మొదల్లో భూమి నుండి వ్యాప్తి చెందే శిలీంధ్రాలు వల్ల బూడిద రంగు మచ్చలు నీటికి దగ్గరగా ఉన్న కాండంపై బూడిద రంగు మచ్చలు ఏర్పడ తాయన్నారు. ఈ తెగులు తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మచ్చలు పెద్దవిగా అయ్యి ఆకులు మరియు కాండం ఎండిపోతాయన్నారు. పొలంగట్లపై కలుపు లేకుండా చూసుకొని నత్రజని వాడకాన్ని తగ్గించి పొటాష్ ఎరువు వేయాలన్నారు. దీని నివారణకుగాను హెక్సాకొనాజోల్ 2 మిల్లీ లేదా వాలి డామైసిన్ 2 మిల్లిలీటర్, ప్రొపికొనజోల్ 1 మిల్లీలీటర్, అజోక్సీస్టోబిన్ 23 శాతం ఎస్‌సి 1 మిల్లీలీటర్, లేదా అజోక్సీస్టోబిన్‌ంటెబుకొనజోల్ 1.5 మిల్లీలీటర్ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసు కోవాలన్నారు. అలాగే ఇదే వాతావరణంలో సుడిదోమ కూడా ఆరంభ దశలో ఉందని ఈ ఆశించిన దుబ్బులు నుంచి రసం పీల్చడం వల్ల ఆకులు పసుపు రంగుకు మారి క్రమేపి ఎండిపోతాయన్నారు. తీవ్రత ఎక్కువగా ఉంటే పైరు సుడులు-సుడులుగా ఎండిపోతుందన్నారు. అలాగే దుబ్బుకు 10 నుంచి 15 పురుగులు అలాగే ఈనిక దశలో 20 నుంచి 25 పురుగులు ఉన్నట్లయితే పురుగు మందులు పిచికారీ చేయాలన్నారు. దీని నివారణకు ట్రైఫ్లూమిజోఫైరం 0.48 మిల్లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎప్పుడూ రెండు లేదా మూడు మందులు కలిపి పిచికారీ చేయరాదన్నారు. రెండోసారి పిచికారీ అవసరమైతే మొదటి మందు కాకుండా రెండో ముందు మార్చి వాడాలి. అలాగే సింథటిక్ పైరిత్రాయడ్ పురుగు మందులు వాడరాదని, వరిలో పర్యావరణ విశ్లేషణ ద్వారా పైరు ఆరోగ్యం, వాతావరణ పరిస్థితి పై అవగాహన ద్వారా తెగుళ్ల పురుగులపై యాజమాన్యం కొరకు నిర్ణయం తీసుకుని తద్వారా పెట్టుబడిని తగ్గించి ఆరోగ్యకరమైన లాభసాటి వ్యవసాయాన్ని చేయాలని రైతులను కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నాయుడు, మేడిశెట్టి బాబి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విఎఎలు కృష్ణతేజ, రేవతి, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి - సామర్లకోట, పెద్దాపురం, గొల్లప్రోలు

సామర్లకోట, పెద్దాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో 'ఓన్ సోర్స్ రెవెన్యూ'పై శుక్ర, శనివారాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయా మండలాల ఎంపిడిఒలు కె.హిమమహేశ్వరి, కెవివి సూర్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. కావున సకాలంలో సర్పం చ్‌లు, కార్యదర్శులు ఆధార్‌తో అనుసంధానం ఉన్న ఫోన్ నంబర్లతో హాజరు కావాలని వారు సూచించారు. అలాగే గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు ఓన్ సోర్స్ రెవెన్యూ పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ప్రారంభం అవుతుందని ఎంపిడిఒ నీతిపూడి సాలెట్ రాజు ఒక ప్రకటనలో తలెఇపారు.

సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా తాటిపాక మధు ఎన్నిక

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా తాటిపాక మధు ఎన్నికయ్యారు. ఈ నెల 21 నుంచి 25 వరకు చండీఘర్‌లో జరిగిన సిపిఐ 25 వ జాతీయ మహాసభ సందర్భంగా గురువారం జాతీయ సమితిని ఎన్నుకున్నారు. ఇందులో ఆంధ్ర ప్రదేశ్ నుంచి మధుకు స్థానం కల్పించారు. ప్రస్తుతం ఆయన జిల్లా కార్యదర్శిగా ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగం అప్రమతతంగా ఉండాలని కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున క్షేత్ర స్థాయి అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. తుపాను నేపథ్యంలో కలెక్టరేట్‌లో 9493206371, 9908454580, టోల్ ఫ్రీ నెంబర్: 1800-425-8585తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఇది 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నెంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

ఉత్సాహంగా స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లరాజానగరంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌ల స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు గురువారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎన్‌సిసి కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ ఆర్.ఎం.అగర్వాల్ మాట్లాడారు. జాతీయ సమైక్యతను ప్రోత్సహించి, సాంస్కృతిక అవగాహన పెంపొందించి భారతదేశ వారసత్వం, సంప్రదాయాల గౌరవభావం పెంచడమే ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దేశంలోని 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల 17 ఎన్‌సిసి డైరెక్టరేట్లకు చెందిన 300 మంది సీనియర్ క్యాడెట్లు ఈ క్యాంపులో పాల్గొంటున్నారని తెలిపారు. అక్టోబర్ 5వ తేదీ వరకు క్యాంపు కొనసాగుతుందన్నారు. భాగస్వామ్య అనుభవాలు, సమాజ జీవనం ద్వారా క్యాడెట్లలో ఏకత్వం, నాయకత్వం, క్రమశిక్షణ, దేశభక్తి విలువలను బోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఇవన్నీ క్యాడెట్లలో నాయకత్వ నైపుణ్యాలు, స్నేహబంధం, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించడానికి దోహదం చేస్తాయన్నారు. దీనిలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ హెచ్ ఎస్ మానిక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ప్రతాప్

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా బొడ్డు ప్రతాప్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు యర్నగూడెం శాఖా గ్రంథాలయంలో ఎంఇఒ శ్రీనివాసరావు సమక్షంలో సమావేశం నిర్వహించారు, ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయం ఆధునిక దేవాలయం అన్నారు. గ్రంథాలయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 11 మంది సభ్యులతో అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బొడ్డు ప్రతాప్‌కుమార్, ఉపాధ్యక్షునిగా ఎలిగంటి వెంకటస్వామి, కార్యదర్శిగా చింతా సాయిచైతన్య, సహాయ కార్యదర్శిగా జగతి పరమేశ్వరరావు తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంతా భరత్‌బాబు, ఎంపిటిసి సభ్యులు బొంతా చినబాబు, టిడిపి నాయకులు బొల్లిన విజయభాస్కర్, జనసేన నాయకులు వర్ధినీడి నరేంద్ర, గద్దె శ్రీనివాస్, విఆర్‌ఓ చాంద్ భాషా, గ్రంథాలయ అధికారి జి.అనిత తదితరులు పాల్గొన్నారు

ఆదర్శలో అంతర్జాతీయ ఫార్మసిస్ట్ డే

ప్రజాశక్తి-గోకవరం

విజేతలకు బహుమతులు అందిస్తున్న శ్రీనివాసరావు

అంతర్జాతీయ ఫార్మసిస్ట్ డేను ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆడిటోరియంలో ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాథ్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెఎన్‌టియుకె ప్రొఫెసర్ డాక్టర్ సమయమంతుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి మారుమూల ప్రాంతంలో అద్భుతమైన వసతులు కలిగిన కళాశాలను నిర్వహించడం విద్యార్థుల అదృష్టమన్నారు. పుట్టిన ఊరికి ఒక గుర్తింపు రావాలని ఇక్కడ కళాశాలను ప్రారంభించిన యాజమాన్యం అభినందనీయులన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా రావడం హర్షణీయమన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకి మొట్టమొదటి ప్రైవేటు ఫార్మసీ కాలేజ్ ఆదర్శ కాలేజ్ అనిత ఎలిఆపరు. మెదటి ఏడాదే నాలుగు విభాగాల్లో ఆదర్శ విద్యార్థులు మొదటి పది ర్యాంకుల్లో ఉండడం గర్వకారణమన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ నాగమణి, ప్రిన్సిపల్ త్రినాథ్‌లు, కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మగుండ క్షేత్రంలో అన్నసమారాధన

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ముక్కామల బ్రహ్మగుండ క్షేత్రంలల గురువారం అన్నదానం నిర్వహించారు. దసరా ఉత్సవాలు సందర్భంగా గ్రామానికి చెందిన దాత అబ్బూరి కృష్ణారావు కుమారుడు అబ్బూరి నరేంద్ర దంపతులు ఈ అన్నదానం చేశారు. తొలుత వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

నేడు సామర్లకోట కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఇన్‌ఛార్జ్ ఛైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 57 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యులకు పంపిం చినట్లు చెప్పారు. సమావేశానికి వార్డు మెంబర్లు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

చేబ్రోలు మహిళా సమైక్య కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం పి.విజయలక్ష్మి, ఐపిఒ సందీప్, ఎటిఎ సన్యాసిరావు వివిధ ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు.

ఆధార్ ఛార్జీల పెంపు తగదు

ప్రజాశక్తి - కాకినాడ

అక్టోబర్ నుంచి ఆధార్ సర్వీస్ ఛార్జీలు పెంపు చేయడం తగదని పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు గురువారం ఒక ప్రకటనలో అన్నారు. జిఎస్‌టి పన్నులు తగ్గించామని చెప్పే ప్రభుత్వం ఆధార్ ఛార్జీలు పెంచడం సహేతుకం కాదన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా పలుచోట్ల మహిళలకు గురువారం వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని పలు సూచనలు చేశారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు.

రామచంద్రపురం: ద్రాక్షారామ సచివాలయంలో గురువారం 108 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్నసుధ తెలిపారు. స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మండల అధికారి డాక్టర్ సందీప్ నాయుడు, వైద్యాధికారి డాక్టర్ రత్నసుధ మాట్లాడుతూ కార్యక్రమంలో గర్భిణులను పరీక్షించుట, కౌమార బాలికలలకు హెచ్‌బి పరీక్షలు, మహిళలకు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు నిర్వహించామన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు పోషకాహార స్టాల్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, కొత్తపల్లి అరుణ, వైస్ ప్రెసిడెంట్ బుచ్చిరాజు, వార్డు మెంబర్లు పంచాయతీ సెక్రటరీ పెట్టా సత్యనారాయణ, కూటమి నాయకులు, ఆరోగ్య సిబ్బంది, వీరవేణి, జానీకమ్మా, వరలక్ష్మి, శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** చెముడులంక శివారు గాంధీ నగరం ఎంపిపి స్కూల్లో అంగన్‌వాడీ కేంద్రం వద్ద స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎన్.లక్ష్మి స్నేహ గర్భిణులకు, బాలింతలకు వైద్యపరీక్షలు చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకట రత్నం, ఎంపిటిసి తమ్మన భాస్కరరావు, టిడిపి గ్రామ యూనిట్ ఇంచార్జ్ నాగిరెడ్డి సత్యానందం, గుండు మల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** మగటపల్లిలో సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి అధ్యక్షతన 'ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబము' వైద్య, అవగాహనా సదస్సు నిర్వ హించారు. వివిధ రకాల వ్యాధులపై లూటుకుర్రు వైద్యాధికారిణి డాక్టర్ కె.సత్యవతి అవగాహన కల్పిం చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి కో కన్వీనర్ నామన రాంబాబు, వివిధ విభాగాల వైద్య సిబ్బంది, పంచాయతీ కార్య దర్శి, తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** స్థానిక టౌన్ హాల్ 23, 24 వార్డులలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, పిఎంపి వైద్యులు కోనసత్యనారాయణ ప్రసంగించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జిలు బొడ్డు రామకృష్ణ, ముక్కా దాలయ్య, జొన్నపల్లి సత్తి బాబు, కాళ్ల ఆనంద్, ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేస్తూ మండలంలో నిర్వహించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి..ఆఖరి రోజు సర్పంచ్ బద్రి బాబ్జి అధ్యక్షతన చినగాడవిల్లి పంచాయతీ కార్యాలయంలో ఉప్పలగుప్తం పిహెచ్‌సి వైద్యాధికారి ఎల్.నాగా ర్జున మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టి కాహార ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు నిమ్మకాయల రాము, సిహెచ్‌ఒ ఎం.విజయలక్ష్మి, సూపర్‌వైజర్ జి.రామచంద్రరావు, పిహెచ్‌సి సిబ్బంది జి.కమల, డి.నాగేశ్వరరావు, జివివి.సత్యనారాయణ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో మహిళలను పరీక్షిస్తున్న డాక్టర్ రత్న సుధ

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

కొవ్వూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభించామని ప్రిన్సిపల్ జె.సునీత తెలిపారు. ఈనెల 26 నుంచి 29 వరకూ పేర్లను ం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆమె సూచించారు. 27 నుంచి 29 సర్టిఫికెట్ల పరిశీలన, 29 నుంచి అక్టోబరు 1 వరకు వెబ్ ఆప్షన్ల పరిశీలన చేస్తామన్నారు. 3న వెబ్ ఆప్షన్లు మార్పుకు అవకాశం ఉందన్నారు. 6న సీట్ల కేటాయింపు, 7న విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందన్నారు. బిఎ హిస్టరీ, బికాం కంప్యూటర్స్, బికాం జనరల్, బిఎస్‌సి కంప్యూటర్స్, బిఎస్‌సి మ్యాథమెటిక్స్, బిఎస్‌సి కెమిస్ట్రీ, బిఎస్‌సి బోటనీ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.

నగర అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ రూపకల్పన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగర సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా నగరపాలక సంస్థ 2026-27 వార్షిక బడ్జెట్‌ను సిద్ధం చేయాలని అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్ లో ప్రతిపాదిత బడ్జెట్ రూపకల్పనపై శాఖాధిపతులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా అన్ని విభాగాల అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ప్రజా శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా వార్షిక బడ్జెట్ అంచనాలు ఉండాలని సూచించారు. నగరంలో ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేలా పార్కుల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అధిక కేటాయింపులు ఉండాలన్నారు. అక్టోబర్ 8 నాటికి నివేదికను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, అన్ని విభాగాల హెచ్‌ఒడిలు పాల్గొన్నారు

CHANGE OF NAME

I, MOHAMMAD KAREEMULLAH, S/o. Mohammad Mohibullah, D.No. 15-4-18/305, Vignesh Towers, Girls High School Street, Kovvur, E.G.Distrct, A.P., PIN: 534350. I have changed my name from **MOHAMMAD KARIMULLAH** (Old Name) to **MOHAMMAD KAREEMULLAH** (New Name). Hence forth Iam being called **MOHAMMAD KAREEMULLAH,** S/o. Mohammad Mohibullah, for all purpose.

ప్రకటన

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి గ్రామం ముస్లింవీధి డోర్.నెం.1-208రు కాపురస్తులు **షేక్ వల్లీ గారి కుమారుడు షేక్ బషీర్ జానీ** నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియచేయునది ఏమనగా.

నా క్లయింటు తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఆస్తికి లింకు **దాక్యూమెంట్సు నెం.3552/2018** తుని సబురిజిస్ట్రారు ఆఫీసు మరియు **దస్తావేజు నెం.8255/2020** తుని సబురిజిస్ట్రారు ఆఫీసు నందు రిజిష్టీ కాబడిన రెండు లింకు డాక్యూమెంట్సు బెండపూడి నుండి తొండంగి వచ్చుచుండగా పడిపోయినవి. ఎంత వెతికినను అట్టివి లభ్యము కాలేదు, గనుక యిందుమూలముగా తెలియచేయునది ఏమనగా సదరు రెండు లింకు డాక్యూమెంట్సు ఎవ్వరికి అయిన దొరికినయెడల నాకు తెలియచేయవలెను.

యింకనూ సదరు రెండు దస్తావేజులను పురస్కరించుకుని ఎవ్వరైనా ఎట్టి అన్యాక్రాంతములు చేసినను అట్టివి నా క్లయింటును ఎంతమాత్రం బైండు చేయజాలవు.

ఆస్థి వివరం: కాకినాడ జిల్లా తొండంగి మండలం తుని సబుడి బెండపూడి గ్రామం తాలూకు డోర్.నెం.1-154రు సమీపమున స.నెం.273/1రు దాఖలా చ॥గ 121 లు ఖాళీ నివేశన స్థలంకు హద్దులు: **తూర్పు:** అ 33.00 ఆవురుసాటి శ్రీను గారి ఆస్తి. **దక్షిణం:** అ 33.00 నంబారు సత్తిబాబు గారి ఆస్తి. **పడమర:** అ 33.00 నమ్మి సోమరాజు గారి ఆస్తి. **ఉత్తరం:** అ 33.00 రోడ్డు. సదరు హద్దుల మధ్యస్థమయిన చ॥గ 121లు స్థలం అందుల సర్వం సహా..

Siddanthapu Thirumala Rao, B.A.B.L.
Advocate, #5-81, Valluru/Vunduru, Samalkot Mandal, Kakinada dist, Cell: 8897431181

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 352/2022
I.A. No. 353/2022 in
O.S. No. 406/2017

Between:
Sri Sape John Paul Raju, S/o. Daniel, Christian, age 50 yrs, C/o. Matta Gandhi, Opposite Out Gate, Rly Station, Vasundhara Lodge, Rajamahendravaram, RJY CJCJ.
...Petitioner/ Defendant
AND
Sri Konku Subba Rao, S/o. Mala Kondayya, Hindu, age 45 yrs, D.No. 80-16-27/3, Srinivasa Nagar, Rajamahendravarm, RJY CJCJ.
...Respondent/ Plaintiff

పై నెంబరు గ్రంథంలో రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-10-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.భరణికుమార్
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
25-9-2025 సెల్:9848315163